19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 17 జులై 2025 పేజీలు : 8

## గడువులోపు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలి

**-జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, మల్లాపూర్, జులై 16:** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు గడువులోపు ఇండ్ల నిర్మా ణాలు త్వరితగతిన పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రాసద్ అన్నారు. బుధవారం మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారి ఇంటి నిర్మాణ పనుల ను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి నిబంధనల ప్రకారం నాణ్యతతో పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని అధి కారులకు ఆదేశించారు. ఇండ్ల నిర్మాణా లకు అవసరమైన ఆర్థిక తోడ్పాటును ఇవ్వాలని సంబందిత అధికారులకు సూచించారు. అలాగే సిరిపూర్, సాతారం గ్రామాల్లో రూ.20లక్షలతో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రాలతో పాటు సిరిపూర్ లో ఈజీఎస్ నిదులతో రూ.20లక్షలతో -2లో

## మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

**-ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**
**-మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగి మరో 10 మందికి ఉపాధి కల్పించాలి**
**-మహిళల పేరు మీదే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ**
**-లాభసాటి పామాయిల్ పంట సాగు దిశగా రైతుల దృష్టి సారించాలి**
**-పెద్దపల్లి పట్టణంలో పర్యటించి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గోన్న మంత్రి తుమ్మల**








**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి,) జూలై 16:** మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు బుధవారం పెద్దపల్లి పట్టణంలో పర్యటించి గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దాసరి అనసూయ (సీతక్క), ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి.దివ్య, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ రాజ్ ఠాకూర్ లతో కలిసి పెద్దపల్లి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని అన్నారు. రాష్ట్రంలో మహిళలు భద్రాచలం, యాదాద్రి, వేములవాడ ఎక్కడికైనా ఉచితంగా వెళ్లేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం -2లో



## బలహీనవర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**-బిసి రిజర్వేషన్ల కుదింపు బిఆర్ఎస్ హాయంలోనే**
**-బిసి రిజర్వేషన్ల పై బిజెపి, బిఆర్ఎస్ రాజకీయాలు సరికాదు**
**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 16:** కాంగ్రెస్ ప్రభుత్వం. బలహీనవర్గాలకు అండగా ఉంటుందని, బిసి రిజర్వేషన్ల కుదింపు 2018లో బిఆర్ఎస్ హాయంలోనే జరిగిందని, బిసి రిజర్వేషన్ల పై బిజెపి, బిఆర్ఎస్ రాజకీయాలు సరికాదని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లను అమలు చేయడానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం డేడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి శాసనసభ, శాసనమండలిలో అన్ని పార్టీలను సంప్రదించి ఏకగ్రీవంగా బిసి రిజర్వేషన్ల బిల్లును ఆమోదించిందని, బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొంది గవర్నర్ పరిశీలించిన అనంతరం నివేదికను రాష్ట్రపతికి పంపారన్నారు. రాష్ట్రపతికి బిల్లు పంపి మూడు నెలలు అవుతున్న రాష్ట్రపతి -2లో

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

**జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, మల్లాపూర్, జులై 16:** విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల తరగతి గదులలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, శుభ్రంగా ఉంచాలని, మధ్యాహ్న భోజనాన్ని గ్యాస్ పొయ్యి మీదనే చేయాలని వంట సరుకులను ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు బోధించే విద్య విధానాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు బోధించే విధానాన్ని విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొదటి స్థానం సాధించాలని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, మల్లాపూర్ మండల తహసిల్దార్ రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో "ఇంగ్లీష్ క్లబ్"





**-చల్లూరు జడ్పీహెచ్ఎస్ ఆదర్శనీయం**
**-"బుధవారం బోధన"లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు విలేకరి వీణవంక జూలై 16:** విభిన్న రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదర్శనీయమని, ఆంగ్లంలో పట్టు సాధించేందుకు ఇక్కడ ప్రారంభించిన ఇంగ్లీష్ క్లబ్ ను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. వీణవంక మండలం చల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "బుధవారం బోధన" కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, పెయింటింగ్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. అనంతరం " బుధవారం బోధన" కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లోనూ తీర్చిదిద్దేందుకు చల్లూరు పాఠశాల ఉపాధ్యాయ బృందం తీసుకున్న చర్యలను అభినందించారు. ఇక్కడి విద్యార్థి ప్రపంచ -2లో

## పోచమ్మ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న పిఎస్ఆర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 16 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంకొత్తపేట గ్రామంలో పోచమ్మతల్లి, పోతురాజు, నాభిశిల (బొడ్రాయి), భూలక్ష్మి మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొనుగోటి శ్రీనివాస రావు బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వెల్గటూర్ మండల కేంద్రంలో టీ టైం షాప్ ను ప్రారంభించారు. ప్రమాదంలో గాయపడిన ఎండపల్లికి చెందిన ఎండీ అభిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, పి ఎస్ ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో “ఇంగ్లీష్ క్లబ్”

**మొదటి పేజీ తరువాయి...** వేదిక టెడ్ హెడ్ కార్యక్రమానికి ఎంపికవడం పట్ల అభినందించారు. వినూత్న రీతిలో జడ్పీహెచ్ఎస్ చల్లూరు పేరుతో వార్త ఛానల్ ప్రారంభించడాన్ని అభినందిం చారు. ఇలాంటి వినూత్న ఆలోచనలను ప్రతి పాఠశాలకు చేరవేయాలని, అన్ని పాఠశాలల్లోనూ ఇలాంటి విధానాలు అమలు చేయాలని అన్నారు. బుధవారం బోధన కార్యక్రమం అన్ని పాఠశాలల్లోనూ అమలు చేస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాఠాలను ఉపాధ్యాయుల సమక్షంలో మరింతగా నేర్చుకోవచ్చని తెలిపారు. చల్లూరు పాఠశాలలో ఇంగ్లీష్ క్లబ్ ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థిని ఆంగ్ల విద్యలో పట్టు సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారని, జిల్లా వ్యాప్తంగా ఇంగ్లీష్ క్లబ్ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. చల్లూరు విద్యార్థులు రూపొందించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పెయింటింగ్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, ఈ ఎగ్జిబిషన్ ను తల్లిదండ్రులకు కూడా చూపించాలని అన్నారు.విద్యాశాఖ వివిధ కార్యక్రమాలపై విద్యా వాహిని యూట్యూబ్ ఛానల్ ని ఏర్పాటు చేశామని, ఈ ఛానల్ లో ప్రభుత్వ పాఠశాల కార్యక్రమాలు వీక్షించవచ్చని తెలిపారు. విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపిస్తూ వాటిపై రివ్యూ రాయించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలన**

వీణవంక మండలం చల్లూరులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. లబ్ధిదారు ఐలవేణి స్వరూప కుటుంబ సభ్యులతో మాట్లాడి నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని నిర్మాణం దశను బట్టి వెంట వెంటనే ప్రభుత్వం నుండి సొమ్ము చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభారాణి, తహసిల్దార్ రజిత ఎంపీడీవో శ్రీధర్,క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ చారి పాల్గొన్నారు.

## గడువులోపు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి....** గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారుల తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, హౌసింగ్ పీడీ ప్రసాద్, ఈ పి ఆర్ ఓ లక్ష్మణ్ రావ్, తహసీల్దార్ రమేశ్, ఎంపిడివో శశి కుమార్, ఎంపీవో జగదీష్, సిరిపూర్ మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు తదితరులున్నారు.

## ఉమ్మడి జిల్లా వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్‌గా రజిని





**చురకలు విలేఖరి కరీంనగర్, జూలై, 16:** కరీంనగర్ పట్టణంలో బుధవారం వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ ఎస్ రజిని పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంలో తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో నూతనముగా పదవి బాధ్యతలు చేపట్టిన కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ ఎస్ రజిని కలిసి గులాబీ పువ్వుల భోగేలు అందజేసి స్వీట్లు పంచి ఆమెకు పదవి బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల ఏమైనా సమస్యలు ఉన్నాచో ఆ సమస్యలను కరీంనగర్ ఉమ్మడి జిల్లాల తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి బిక్షపతి తీసుకొని వచ్చిన సమస్యల పరిష్కారం కొరకు మీ వంతు కృషి చేయాలని జె సి ఎస్ రజిని కి విజ్ఞప్తి చేయటం జరిగింది కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలో వాణిజ్య పనుల శాఖకు వ్యాపారుస్తుల వద్ద నుండి టాక్సీలను ప్రొఫెషనల్ టాక్స్ లను అన్ని రకాల టాక్సను కట్టించటంలో ఉద్యో గులు కూడా ముందు ఉండాలి ప్రభుత్వ ఖజానాకు ఎక్కువ రెవెన్యూ తేవడానికి ప్రతి ఒక్క ఉద్యోగి సైనికులు లాగా పని చేయాలి ప్రభుత్వం పరంగా ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు తీసుకున్నప్పుడు ప్రతి ఉద్యోగి తమ వంతు ప్రభుత్వ ఖజానాకు రెవిన్యూ తేవటములో ప్రతి ఉద్యోగి తమ వంతు కృషి చేయాలి వ్యాపారుస్తులకు బకాయిలు ఉన్న వ్యక్తులకు ప్రతి ఒక్కరికి మన డిపార్ట్మెంట్ పరంగా ఇవ్వవలసిన నోటీసులను వారికి ఇచ్చి వారి వద్ద నుండి సమాధానం వచ్చే వరకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలి. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలో వివిధ రకాలుగా వ్యాపారాలు చేస్తున్న వ్యాపారస్తులు కూడా ప్రతి ఒక్క రూ మీరు చేసిన వ్యాపారాన్ని బట్టి ప్రతి నెల ప్రభుత్వానికి చెల్లించవలసిన టాక్స్ లను అన్ని రకాల టాక్సను వ్యాపారస్తులు కూడా చెల్లించాలని వారిని కూడా విజ్ఞప్తి చేయటం జరిగింది. మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు ఉద్యోగ సంఘ నాయకులు జి బిక్షపతి మహమ్మద్ సలా వుద్దీన్ శంకర్ అనిల్ కుమార్ ప్రవీణ్ రెడ్డి మహమ్మద్ ఇలియాస్ రజిత సునీత కృష్ణవేణి సప్న కౌసల్య నరేష్ మహమ్మద్ అబ్దుల్ బారి శ్రావణి జగన్ మోహన్ రెడ్డి యింట్ కమిషనర్ ఎస్ రజిని కలిసిన వారిలో సీటిఓ లు ఎస్ చరణ్ కవిత శైలజ ఆనంద్ గౌతమ్ సిద్ధార్థ మేనేజర్ మాదయ్య తదితరులు కలిసి రజిని కి శుభాకాంక్షలు తెలిపారు.

## బలహీనవర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**మొదటి పేజీ తరవాయి...** ఎటువంటి నిర్ణయం ప్రకటించలేదని, ఏ బిల్లు అయిన రాష్ట్రపతి మూడు నెలల్లో నిర్ణయం తీసుకోకుంటే అమలు చేసినట్లే అని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. బిసి రిజర్వేషన్లను షెడ్యూల్ లో చేర్చి చట్టబద్ధత వస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి బిల్లుకు బిజెపి ఇక్కడ మద్దతు తెలిపిందని, కాని 9వ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపడం లేదన్నారు. బిసి రిజర్వేషన్లపై బిజెపి, బిఆర్ఎస్ చేస్తున్న రాజకీయాలు సరికాదని, స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ చివరినాటికి నిర్వహించాలని హైకోర్టు నిర్దేశించిందని, స్థానికసంస్థల ఎన్నికల జాప్యంతో కేంద్రం నుండి రావాల్సిన నిధులు పొందకలేకపోతున్నామన్నారు. తప్పని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం సామాజికంగా వెనుకబడిన వర్గాలకు వారి హక్కులను కల్పించడానికి బిసి ఆర్డినెన్స్ ను తీసుకవస్తుందన్నారు. కేవలం స్థానికసంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్య, ఉద్యోగ అవకాశాల్లో సైతం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను కల్పించడానికి రాజ్యాంగ సవరణ చేసిందని, బలహీనవర్గాలకు రిజర్వేషన్ కల్పించడానికి ఎందుకు చిత్తశుద్ధి చూపడం లేదని ప్రశ్నించారు. బిసిల రిజర్వేషన్ బంతి ఇప్పుడు బిజెపి కోర్టులో ఉందని, 9వ షెడ్యూల్లో చేర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, గాజెంగి నందయ్య, గాజుల రాజేందర్, జున్నురాజేందర్, రాధాకిషన్, పిప్పరి అనిత, భీరం రాజేష్, ముకస్సర్ అలీ నేహల్, గుండా మధు, అద్నాన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

**మొదటి పెజీ తరువాయి....** నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయల మహిళలకు వడ్డి లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 670 కోట్ల రూపాయల వడ్డి లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డి లేని రుణాలు అందిస్తామని అన్నారు. మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని అన్నారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ చేశామని, రైతు బీమా కు 3 వేల కోట్ల అందించామని అన్నారు. గతంలో అందించిన మంచి కార్యక్రమాలను రెట్టింపు సహాయం ప్రస్తుతం అందిస్తున్నామని అన్నారు. పామాయిల్ పంట పెద్దపెల్లి జిల్లాలో విస్తారంగా పండించాలని, ఎకరానికి నాలుగు సంవత్సరాలలో 51 వేల రూపాయల సబ్సిడీ అందిస్తామని అన్నారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలతో ఆదాయం లభిస్తుందని, పామాయిల్ పంటకు మార్కెట్ సమస్య, కోతుల బెడద, కార్మికుల సమస్య ఉండదని అన్నారు. 25 వేల వరకు పామాయిల్ పంటకు ధర లభించేలా కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లిలో తిరుమాలయ కంపెనీ పామాయిల్ ఫ్యాక్టరి నిర్మిస్తుందని అన్నారు. రాబోయే నెల రోజులలో సిద్దిపేటలో పెద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు.మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడం తో పాటు లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. మంథని కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో మహిళా సంఘాల ద్వారా మెగా వాట్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహిళల ద్వారా రైతులు పండించిన పంటను మద్దతు ధరతో కొనుగోలు చేశామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు పెద్దపల్లి పట్టణంలో వీ - హబ్ మంజూరు చేశామని, మరో నెల రోజుల్లో దీనిని ప్రారంభిస్తామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వంతో విధానపరమైన చర్చలు జరిపి గోదావరి, కృష్ణ నది జలాల్లో మన హక్కులు కాపాడేందుకు, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మంత్రి దాసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, అందుకున్న విజయం అందరికి పంచుద్దామనే నినాదంతో మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్చాలని, 60 సంవత్సరాల దాటిన వారు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.

# పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు

**-ఇబ్రహింపట్నం మాజీ ఎంపిపి నేరెళ్ళ దేవేందర్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూలై (16) :** పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుములు రేవంత్ రెడ్డి సారధ్యంలో ,రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మాజీ ఎంపిపి నేరెళ్ళ దేవేందర్ అన్నారు.బుధవారం మండలం లోని తిమ్మాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతు రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా 18 నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింద న్నారు.రైతుబంధు, రైతుబీమా తదితర సంక్షేమ పథకాలను అందజేస్తున్నదని ఇటీవల రాష్ట్రంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు,నుతన రేషన్ కార్డుల మంజూరు చేయటంమే కాక కోరుట్ల నియోజికవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు,రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు సహకారంతో నియోజిక వర్గం పరిధిలో పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధి, ఇందిరమ్మ ఇల్ల మంజూరు చేసి ప్రోసిడింగ్ లను పటణా,గ్రామలలో స్దానిక నాయకులతో సంక్షేమ పథకాలు లు పార్టీలకతీతంగా అందచేస్తు, అభివృద్ధి కోసం కృషి చేస్తుదన్నారు. ఇటీవలే ఇబ్రహీంపట్నం మండలం లోని యామాపూర్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు బత్తుల శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించటం ఓ నిదర్శనమన్నారు.అభివృద్ధి కోసం సమిష్టిగా ముందుకు వెళ్ళి గ్రామలను అభివృద్ధి చేసుకోవలనీ మాజీ ఎంపిపి సుచించారు.



# బిసి రిజర్వేషన్ బిల్లుపై సంబరాలు

**-మహాత్మగాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ అధినాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూలై (16) :** జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో బుధవారం బిసి రిజర్వేషన్ బిల్లు 42% అమెదం తెలపటం పట్ల గ్రామంలోని మహాత్మగాంది విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ అదినాయకులు ఎఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మాజీ మంత్రి జువ్వాడి రత్నకర్ రావు,కోరుట్ల నియోజికవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు,రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు చిత్రపటలకు పాలభిషేకం కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు.అనతరం మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం లో స్ధానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు హర్షనీయమని,కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగు తుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రంను నిలిపారన్నారు. అనతం మిఠాయిలు పంచుకొని సంబు రాలు జరుపుకున్నరు.ఈ కార్యక్రమంలో సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న,ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి పెంట లింబద్రి,సేవదళ్ మండల అధ్యక్షుడు నాంపల్లి వెంకటాద్రి, ఎఎంసి డైరెక్టర్ గుమ్మల రమేష్,సినియర్ పార్టీ నాయకులు బుర్రి ముత్యం,తరి రామనుజం,పుప్పాల నాగేష్,అందుగుల నాగేష్,గోడిసెల వెంకటేష్, రెడ్డవేన అజయ్ ,అన్నరపు రాకేశ్,అంకతి రాజన్న,కుమ్మరిపెళ్ళీ రామనుజం, కట్ట రాజగౌడ్,పందిరి పోచయ్య,నర్సయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం

**-ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుంది -టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూలై 16 :** ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల కు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుం టుందని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన 21 లక్షల 93 వేల విలువగల 42 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం సుజిత్ రావు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని అని అన్నారు.ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,,మెట్పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు యండి షాకీర్,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంధం రాజేశం,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్, ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కుంటాల వికాస్ ,వెంకట గిరి,మామిడి రాజశేఖర్ రెడ్డి,జాఫర్,ఇప్పపెల్లి గణేష్,జిందం ప్రకాష్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్,మజ్జు,సమీర్ సర్వార్,ఎట్టెం మల్లేష్,దామ రాజేష్,మొగిలి రాజేందర్,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మ పోచమ్మలను దర్శించుకున్న సుజిత్ రావు



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి ,జూలై 16 :** పట్టణంలో మహాలక్ష్మి అమ్మ మరియు పోచమ్మ లను ప్రతేక పూజలు నిర్వహించి దర్శించుకున్న టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్,వెంకట గిరి,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఇప్పపెల్లి గణేష్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్,మజ్జు,సమీర్ సర్వార్,ఎట్టెం మల్లేష్, రెబ్బాస్ మల్లేష్,దామ రాజేష్,మొగిలి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం



**చురకలు విలేకరి ఎండపల్లి జూలై 16 :** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లిలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో బుధవారం నాడు రాజారాంపల్లిలోని స్వామి వివేకానంద కూడలిలో గులాబీ జండాను ఎగురవేశారు.అనంతరం గ్రామ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాచలం జగన్,రాజారాంపల్లి మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయ్యారని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు బి ఆర్ ఎస్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రేండ్ల కృష్ణ,సీనియర్ నాయకులు మారం జగన్ మోహన్ రెడ్డి,రామడుగు రాజేష్, పడిదం వెంకటేష్ మెరుగు జానీ ,గాదం భాస్కర్,ఉప్పు రాజయ్య, ముక్తి చందు , మల్లేశం, భూరగడ్డ మౌనిక, చేలుపురి లచ్చయ్య , మండల శ్రీనివాస్ ,గాజుల నరేష్, బైరి భారత్ ,దేవి నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వాసికి డాక్టరేట్




**చురకలు విలేకరి,జగిత్యాల, జూలై 16 :** జగిత్యాల పట్టణానికి చెందిన మామిడి వేణుమాధవ్ నిజామాబాద్లోని తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవ వేడుకల్లో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్వర్మ చేతుల మీదుగా పిహెచ్డి పట్టాను అందుకున్నారు.మామిడి వేణుమాధవ్ పిజి పూర్తి చేసిన అనంతరం హైద్రాబాద్లోని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్లో గవర్నెన్స్ ఆఫ్ వాటర్ అండ్ సానిటేషన్ ప్రోగ్రాం, రోల్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్స్ అండ్ కమ్యూనిటీ బేస్ట్ ఆర్గనైజేషన్స్ అనే అంశంపై పరిశోధన చేసి పిహెచ్డి పూర్తి చేశారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా పిహెచ్డిపట్టాను అందుకున్న మామిడి వేణుమాధవ్ను పలువురు అభినందించారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణ

**-ప్రజల ప్రాణాల పరిరక్షణే లక్ష్యం**
**-ఉద్యోగుల అవగాహన సమావేశంలో విద్యుత్ శాఖ జిల్లా ఎస్ఇ సుదర్శనం**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 16 :** విద్యుత్ ప్రమాదాల నివారణ ప్రజల ప్రాణాల పరిరక్షణే లక్ష్యంగా మెరుగైన విద్యుత్ అందించేలా పునరంకితమై పని చేద్దాం అని జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ సుదర్శనం అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలాల్లో పర్యటించిన జిల్లా ఎస్ఇ సుదర్శనం విద్యుత్ శాఖ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఎస్ఇ సుదర్శనం 132/33కేవీ, 33/11కెవి కథలాపూర్ సబ్ స్టేషన్ లను సందర్శించి నూతనంగా నిర్మిస్తున్న సిరికొండ సబ్ స్టేషన్ పనులను సమీక్షించి త్వరితగతిన పనులు చేయాలని కాంట్రాక్ట్, అధికారులకు సూచించారు. తదనంతరం కోరుట్ల లోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో మూడు మండలాల విద్యుత్ సిబ్బందితో విద్యుత్ ప్రమాదాల నివారణ, విద్యుత్ భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించారు. జగిత్యాల జిల్లాలో విద్యుత్ ప్రమాదాల జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు. ఎస్ఇ వెంట మెట్ పల్లి డీఇ మధుసూదన్, డిఇ టెక్నికల్ జిల్లా సేఫ్టీ ఆఫీసర్ గంగారాం , ఏడీఇ రఘుపతి , ఏఏఓ భూమయ్య, కోరుట్ల,మేడిపల్లి, కథలాపూర్ మండలాల ఏఈ లు, సబ్ ఇంజనీర్లు , ఓ%డ%ఎం ఆపరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# కేవలం స్థానికసంస్థల ఎన్నికల కోసమే బిసి ఆర్డినెన్స్

**-కులవృత్తులను ప్రోత్సహించడంలో ప్రభుత్వం విఫలం**
**-మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 16 :** కేవలం స్థానికసంస్థల ఎన్నికల కోసమే బిసి ఆర్డినెన్స్ ను రాష్ట్ర ప్రభుత్వం తెరపైకి తీసుకవచ్చిందని, కులవృత్తులను ప్రోత్సహించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. బుధవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 20 నెలల తర్వాత బిసి ఆర్డినెన్స్ తీసువచ్చి బిసిల మెప్పు పొందడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు. బిసిలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బిసి ఆర్డినెన్సు తెరపైకి తెచ్చిందని, ఆర్డినెన్సు న్యాయపరంగా చెల్లుబాటు అయ్యే పరిస్థితి లేదన్నారు. మాజీ సీఎం కేసిఆర్ హాయంలో బిసిలకు పెద్దపీట వేసే విధంగా ఎంబిసిలకు రూ.1000 కోట్లను కేటాయించామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా కులవృత్తులను ప్రోత్సహించడంలో విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో కామారెడ్డిలో ప్రకటించిన బిసి డిక్లరేషన్ ఏమైందని, ఓట్లు, సీట్ల కోసం కాంగ్రెస్ నాయకులు ఇష్టారీతానా హామీలు ఇచ్చారన్నారు. బిసిల రిజర్వేషన్లపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచి బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ చేర్చాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు గంగాధర్, వోల్లెం మల్లేశం, ప్రవీణ్ గౌడ్, శంకర్, రాజన్న, మల్లారెడ్డి, గంగాధర్, అనురాధ, వేణు, ప్రతాప్, హరీష్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ డ్రైవర్ల

# సమస్యలను పరిష్కరించాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 16 :** మున్సిపల్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ప్రజా సంఘాల ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ రవీందర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు తిరుపతి నాయక్, సిఐటియు నాయకులు చౌదరిలు మాట్లాడుతూ 2021లో విడుదలైన జివో ప్రకారం డ్రైవర్లకు రూ.19500 వేతనం చెల్లించాల్సి ఉండగా, కోరుట్లలో డ్రైవర్లకు రూ.15000 మాత్రమే చెల్లిస్తున్నారని, ప్రభుత్వం నుండి జివో జారీ అయిన డ్రైవర్లకు న్యాయబద్ధంగా రావాల్సిన వేతనాలు చెల్లించకపోవడం సరికాదన్నారు. జీవో ప్రకారం డ్రైవర్లకు రావాల్సిన రూ.19500 వేతనాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

## అనుమతులు లేకుండా

# వైద్యపరీక్షలు చేస్తే కఠిన చర్యలు



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జులై 16 :** అనుమతులు లేకుండా వైద్య పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఉపవైద్యాధికారి డా.ఆకుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అనుమతులు, అర్హతలు లేకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సెంటర్లను మూసి వేయించారు. అనంతరం డా.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతుల మేరకు వైద్యపరీక్షలు చేపట్టాలని, ప్రైవేట్ ఆస్పత్రుల్లో అర్హత కల్గిన ల్యాబ్ టెక్నిషియన్లను మాత్రమే నియమించు కోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో వైద్యాధికారి డా. అంజిత్రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నిందితునికి 10 ఏళ్ల జైలుశిక్ష, జరిమానా

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 16 :** మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడిపి ఒకరి మృతికి కారణమైన పల్లికొండ రోహిల్ అనే నిందితునికి 10 ఏళ్లు జైలుశిక్ష, రూ.11 వేల జరిమానా విధిస్తూ ఫస్ట్ అడిషనల్ సెషన్స్ జడ్జి నారాయణ బుధవారం తీర్పు వెలువరించారు. ధర్మపురి పోలీస్ స్టేషన్లో 2022 జూన్ 13న నమోదైన కేసులో నిందితుడైన నిర్మల్ జిల్లా రాంపూర్ కు చెందిన పల్లికొండ రోహిత్ తన స్నేహితులు సునీల్, ప్రవీణ్ లతో పని నిమిత్తం ధర్మపురి మండలం దోమారుకు రాగా అనంతరం తిరిగి వెళ్తున్న క్రమంలో రోహిత్ అతిగా మద్యం సేవించి తన స్నేహితులను బైక్ ఎక్కించుకొని వెళ్తున్న క్రమంలో బైక్ అదుపు తప్పి మధ్యలో కూర్చున్న సునీల్ తలకు తీవ్ర గాయాలయై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి పోచన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు కోర్టులో సాక్ష్యులను ప్రవేశపెట్టగా, బుధవారం నిందితుడైన పల్లికొండ రోహిల్కు 10 ఏళ్ల జైలుశిక్ష. రూ. 11 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి నారాయణ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంతో కృషి చేసిన ఎస్ఐ కిరణ్ కుమార్, పిపి మల్లేశం, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్, సిఎంఎస్ కానిస్టేబుల్ 'రాజు, కిరణ్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, జులై 16 :** ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూరు, యామపూర్, ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి గ్రామాల్లో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎంపిడివో రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని, వేగవంతంగా ఇండ్లను పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి



**చురకలు విలేకరి, రాయికల్, జులై 16 :** ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని ఎంపీడీవో చిరంజీవి అన్నారు. బుధవారం రాయికల్ మండలం రామజిపేట్,తాట్లవాయి,వడ్డే లింగాపూర్, బోర్నపల్లి, తదితర గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన 148 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోల శ్రీనివాస్,కోడిపెల్లి ఆంజనేయులు,కోసరి మహేష్, పాలెపు జలపతి,పాదం రాజు, నారాయణ, బెజ్జంకి మోహన్, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడిన వాహనాల వేలం



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 16 :** ధర్మపురి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ సింగ్ వేలం వేశారు. 18 వాహనాలను వేలం వేయగా రూ.2 లక్షల 19 వేల 964 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. వేలంలో ఎక్సైజ్ ఎస్ఐ జమీల్, కానిస్టేబుల్ గంగాధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సుందరం ఫౌండేషన్ ద్వారా చేయూతనిస్తాం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 16 :** కమాన్ పూర్ మండలం లోని ఎవరైనా బాధితులు ఉంటే వారికి జీవితానిస్తానని సుందరం ఫౌండేషన్ వ్యవసాయ అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి అన్నారు.బుధవారం మండలంలోని పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించి, పలు పేద కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు. కమాన్ పూర్ మండలంలోని స్థానిక గ్రామపంచాయతీ పరిధిలోగల కేశవనగర్లోని పేద కుటుంబానికి చెందిన జంగపల్లి నర్సమ్మ, కిష్టంపల్లెకి చెందిన కొసన రాజయ్య అలాగే మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన దబ్బెట రాజయ్య పలువురు అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి వారికి 25కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకుల ను సుందరం ఫౌండేషన్ ఫౌండర్ మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి సహకారంతో అందజేయడం జరిగింది.అలాగే పిల్లిపల్లెకు చెందిన పిల్లి మల్లయ్య కుమారుడు పిల్లి అజయ్ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, జంగపల్లి లక్ష్మణ్, కుక్క వరప్రసాద్, నల్లెల్లి సత్యనారాయణతో పాటు అనవేన వేణు, కుంభం రవి, కుంభం లింగయ్య, దాసరి మొగిలి, దొంతుల రాజయ్య, దబ్బెట వెంకటేష్, దబ్బెట మల్లేష్, దబ్బెట కిష్టయ్య, దబ్బెట ప్రకాష్, కొండం రాజు, కొసన మల్లయ్య, శంకర్, రమేష్, అనిల్, కురిమిళ్ల ప్రశాంత్, చొప్పరి సంతోష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ద్వారా సేవే లక్ష్యంగా పనిచేస్తాం

**-లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి**




చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 16 : కమాన్ పూర్ మండలంలోని పలు గ్రామాల్లో లైన్స్ క్లబ్ ద్వారా సేవే లక్ష్యంగా పనిచేస్తామని వీధిదీపాలు అందించి గ్రామాల్లో వెలుగు నింపుతున్నామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలంలోని పెంచికల్పేట్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవళిక కారోబార్ శంకర్లకు 50 విద్యుత్ దీపాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్ క్లబ్ ద్వారా ఇప్పటికే జూలపల్లిలో 100 కమాన్ పూర్ గ్రామపంచాయతీకి 100 పెంచికల్పేట్ 50 విద్యుత్ దీపాలు అందజేయడం జరిగిందని అన్నారు. క్లబ్బు ద్వారా మరిన్ని సేవలు చేసేందుకు ముందు వస్తున్నాం పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ ఉపాధ్యక్షులు లయన్ బోనాల వెంకటస్వామి , కమాన్ పూర్ లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ గిరి రామ , జబ్బార్ ఖాన్, లయన్ అనవే ని లక్ష్మీరాజ్యం లయన్ మాటేటి కుమార్ ఎంపీడీవో గంగాల లలిత ఇన్చార్జి ఎంపీ మారుతి తదితరులు పాల్గొన్నారు.

### సంజయ్ కేంద్ర మంత్రి అయినా..

# కార్పొరేటర్‌లా మాట్లాడటం బుద్ధిహీనత్వానికి నిదర్శనం

**-స్థానిక సంస్థల ఎన్నికల వేళా.. ముస్లిం రిజర్వేషన్ల పేరుతో బండి సంజయ్ సరికొత్త డ్రామా**

**హిందూ, ముస్లిం, మస్జీద్, మదర్సా ఎంఐఎం, ఒవైసీ అనే పదాలు లేకుంటే సంజయ్ వార్డు మెంబర్ కాలేడు**

**-ముస్లింల దుర్భర జీవితాలపై అధ్యయనం చేశాకనే వెనుకబడిన తెగలకు రిజర్వేషన్లు ఇచ్చారు**

**ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**



కరీంనగర్, జూలై 16 : ఎన్నికలు వచ్చిన ప్రతిసారి బిజెపి నేతలకు హిందూ, ముస్లింల మధ్య వైశమ్యాలు రెచ్చగొట్టడం వెన్నతో పెట్టిన విద్య అని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కొత్త పల్లవిని అందుకోవడం విడ్డూరమని, సంజయ్ కేంద్ర మంత్రిగా కాకుండా, కార్పొరేటర్ స్థాయిలో మాట్లాడడం అతడి బుద్ధిహీనత్వానికి నిదర్శనమని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, బుధవారం ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. హైదరాబాద్ మాజీ ఎంపీ, ఎంఐఎం పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ, ముస్లింలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో 10% రిజర్వేషన్లు కల్పించాలని ఆనాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరగా, నాటి ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రిటైర్డ్ జడ్జి రాజేందర్ సచార్ కమిటీనీ, ముస్లింల జీవనస్థితిగతులపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసి, సచార్ కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దళితుల కంటే ముస్లింలు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో, దారిద్ర రేఖకు దిగువన, తీవ్రంగా వెనుకబడి, దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని కమిటీ నివేదిక తీసుకున్నాక, అప్పటి సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆనాడు ముస్లింలకు 10% రిజర్వేషన్లను కేటాయిస్తూ ఆర్డినెన్స్ జీవోను తీసుకొస్తే, కొందరు ఓర్వలేని వాళ్లు, సుప్రీం కోర్టును ఆశ్రయించగా, ప్రస్తుత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ చొరవతో, దివంగత సీఎం వైఎస్సార్ కృషితో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, ముస్లింలలో వెనుకబడిన తెగలకు 4శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సెక్యులర్ ప్రభుత్వాలు కొనసాగినంత కాలం బీజేపీ పప్పులు ఉడకవన్నారు. ముస్లింలు ఎప్పుడు ఎవరికి రిజర్వేషన్లు వద్దని అనలేదన్నారు. దేశంలో ప్రజలందరూ కులాల పేరుతో, మతాల పేరుతో జాతుల పేరుతో పోట్లాడుకుంటుంటే బిజెపి మాత్రం దేశాన్ని దోచుకొని కార్పొరేట్ కంపెనీలకు దేశ వనరులను ధారా దత్తం చేస్తుందని ఆరోపించారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి హిందువులను ఓటు బ్యాంకుగా మార్చి స్వంతంగా రాజకీయ లబ్ధి పొందే బండి సంజయ్ తో పాటు మరికొందరు బిజెపి నాయకులు వారి సొంత ప్రయోజనాల కోసం హిందూ ముస్లింల మధ్య వివాదాలు తీసుకొస్తారన్నారు. బీజేపీతో దేశానికి ఏమి లాభం జరగలేదని, బండి సంజయ్ తో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో ఏమి ఒరగలేదని విమర్శించారు. దేశంలో ముస్లింలే లేకుంటే బీజేపీ అడ్రస్ గల్లంతయ్యేదని, బండి సంజయ్ లాంటి వాళ్లు కనీసం వార్డు మెంబర్ గా కూడా గెలిచే పరిస్థితి ఉండకపోయేదన్నారు.

## కస్తూర్బా పాఠశాలకు 120 ఐరన్ బెడ్స్ మంజూరు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 16 :** రామగిరి మండలం పన్నూరు గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలకు 120 ఐరన్ బెడ్స్ మంజూర్ అయ్యాయి. ఇటీవల కాలంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఈ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ సమస్యను మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారు 120 బంకర్ బెడ్స్ ను డీఈఓ మాధవి ఆధ్వర్యంలో పాఠశాలకు పంపించారు. 60 పైన,కింద ఉండే డబుల్, 60 సింగిల్ కాట్ ఇనుప మంచాలు పాఠశాలకు చేరాయని స్పెషల్ ఆఫీసర్ మంజుల తెలిపారు. వీటిని మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు, కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## సంవత్సరం అవుతున్నా అమలుకాని ప్రభుత్వ జి.ఓ...567



**చురకలు విలేఖరి వీణవంక జూలై 16 :** వీణవంక మండలంలో రైతులకు రుణ మాఫీ 2024 పథకం జి.ఓ పూర్తి స్థాయిలో అమలు కాకపోవడం తో రైతులు ఎదిరి చూపులు చూస్తున్నారని రైతులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు .వారు మాట్లాడుతూ..2023అసెంబ్లీ ఎన్నికల సమయంలో, కాంగ్రెస్ పార్టీ ప్రతీ రైతుకు రెండు లక్షలరుణమాఫీ చేస్తామని హామీ ఇస్తూ.. పార్టీ మ్యానిపేస్టోలో సైతం చేర్చారు.అధికారంలోకి వచ్చాక మాట మర్చి ప్రతీ రైతుకు కాకుండా, ప్రతీ రైతుకుటుంబానికి రెండు లక్షల రుణ మాఫీ అన్నారు.ఐనా అందరికి మాఫీ కాలేదని,రెండు లక్షలలోపు పంటరుణం ఉన్న రైతులకు సైతం చాలా మందికి కాలేదని వారు అన్నారు. వ్యవసాయ శాఖ పంట రుణమాఫీ పథకం 2024, జి.ఓ. నెంబర్ 567ను జులై 15. 2024న విడుదల చేసిందని, సంవత్సరం అయినా జీ.ఓఅమలు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని, పంటరుణ మాఫీ 2024 పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణంచిన సమయంలో క్షుణ్ణంగా పరిశీలన తరువాతనే మార్గదర్శకాలను నిర్ణయించి రుణమాఫీ జీ.ఓ 567ను వ్యవసాయ శాఖ విడుదల చేసిందని, ప్రభుత్వం స్పందించకుంటే, ప్రభుత్వం ఇచ్చిన జీ. ఓ. ప్రభుత్వమే అమలు చేయడంలేదని లోకాయుక్తలో లేదా, హైకోర్టు లో గాని రైతులతో కలిసి రిట్ వేస్తామని అన్నారు. బొంతుపల్లి మాజీ ఉప సర్పంచ్లుబావు సంపత్,చదువుజితేందర్ రెడ్డి,నరహరి మల్లా రెడ్డి లుఅన్నారు.

## సంఘ భవనానికి నిధులు కావాలి : టీచర్స్ యూనియన్



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , జూలై 16 :** టీచర్స్ యూనియన్ మెట్పల్లి అసంపూర్తిగా ఉన్న సంఘ భవనానికి నిధులు కావాలి అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడ నర్సింగ్ రావు కి వినతి పత్రం సమర్పించగా ఎస్ డి ఎఫ్ నిధుల నుండి 3 లక్షలు మంజూరు చేయడం జరిగింది వారి ఆదేశానుసారం ఎం ఈ ఓ చంద్రశేఖర్ మరియు మెట్పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం పని ప్రారంభించుటకు పూజా కార్యక్రమం నిర్ణయించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ తిరుపతి మరియు వర్క్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఉపాధ్యాయులు సిహెచ్ వేణుగోపాల్, లింగారెడ్డి శ్యామ్ తయర్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్,మండల అధ్యక్షులు పుల్లూరి వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు రాజగోపాల్,ఎలేష్,కట్కం రాజు,తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

**-ప్రధాని మోడీకి లక్ష పోస్ట్ కార్డు లతో ఉద్యమం**
**-లక్ష మందితో ప్రధాని మోడీకి పోస్ట్ కార్డు ఉద్యమం**
**-ఖనిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు**
**-జేరిపోతుల పరశురాం జాతీయ చైర్మన్**
**-కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ముద్ర సాధన సమితి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 16 :** కరెన్సీ నోట్లపై భారతరత్న ఆర్.బి.ఐ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలని ఢిల్లీ నుండి వస్తున్న జీప్‌యాత్రకు, బుధవారం గోదావరిఖని పట్టణంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పక్షాన స్వాగతం పలికారు, కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మ సాధన సమితి జాతీయ చైర్మన్ జేరిపోతుల పరుశురాం, జాతీయ కన్వీనర్ బొల్లి,స్వామి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో కలిసి,, గోదావరిఖని పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా జేరిపోతుల పరుశురాం, శనిగరపువ్వ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు మాట్లాడారు, దశాబ్ద కాలంగా ఆర్.బి.ఐ రూపకర్త బిఆర్ అంబేద్కర్ బొమ్మను భారత కరెన్సీ నోట్లపై ముద్రించాలని దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు, దేశ ప్రధానితోపాటు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు పార్లమెంటు సభ్యులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఎలాంటి చలనం లేదన్నారు, కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్ర కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీకి లక్ష పోస్ట్ కార్డు లతో ఉద్యమం చేపట్టినట్టు వారు వెల్లడించారు, ఢిల్లీలో చేపట్టే దళితులపక్షం సమావేశానికి అన్ని సంఘాలు హాజరై విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈఓ మిట్టపల్లి రాజేందర్ కుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోటగిరి పాపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, నాయకులు బొచ్చు శంకర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, యాసర్ల చిరంజీవి, ఎక్కిరాల రమేష్, ఆలయ ఫౌండేషన్ సభ్యులు, వెంకటేష్, ఈర్ల శ్రీనివాస్, దళిత నాయకులు గొట్టే తిరుపతి, నేరువట్ల నరసయ్య, గాలి పెల్లి సహదేవ్, కొంకటి సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

# కాలిన ట్రాన్స్ ఫార్మర్‌కు ... కర్షకులే దిక్కు..

**-పంటల రక్షణకు కర్షకులకు తప్పని ఎగుమతి పనులు**
**-ఐదు రోజులుగా నిరీక్షణ**
**-ముందుకు రాని సిబ్బంది**
**-రైతులే ఎగుమతి దిగుమతి చేసుకున్న వైనం**



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, జూలై 16 :**

వ్యవసాయ క్షేత్రాలలో రైతులు ఆసక్తితో వేసిన పంటలు ప్రకృతి కన్నీరు చేసి వర్షం పడకపోవడంతో తమ వ్యవసాయ బావిలో ఉన్న,బోరు బావిలో ఉన్న నీరును పంట పొలాలకు,తోటలలోని మొక్కజొన్న తదితర పంటలకు వినియోగించుకునేందుకు విద్యుత్తును వాడుకొని పంటను రక్షించుకునే యత్నం చేస్తున్నారు. ఈ తరుణంలో అడప దడప విధ్యుత్ ట్రాన్స్ఫార్మర్ల ప్యూజులు పోవడం జరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓవైపు వర్షం పడక మరోవైపు వేసిన పంటలు ఎండిపోతున్న తరుణంలో చేసేది ఏమీ లేక ఆకాశం వైపు మెకం పెట్టి అన్న దాత దిక్కు తోచని స్థితిలో నిరీక్షిస్తున్నాడు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలోని తిమ్మపూర్ - గోదుర్ రహదారి పైన ఉన్న ట్రాన్స్ఫార్మర్ గత ఐదు రోజుల క్రితం కాలిపోగ ఏ అధికారికి చెప్పిన పట్టించుకోవడంలేదని నిరీక్షించిన రైతులు మంగళవారం ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ట్రాన్స్ఫార్మర్ బదిలీ ఇచ్చేందుకు ముందుకు వచ్చారని అందుకోసం తామే ట్రాక్టర్లు తరలించే ఏర్పాటు చేస్తున్నామని, ట్రాన్స్ఫార్మర్ తీసుకొని వచ్చి ఇక్కడికి తెచ్చిన తర్వాత మరమ్మతులు చేస్తారని ట్రాన్స్ఫార్మర్స్ సంఘ సభ్యులు వాపోయారు. చేసేదేమీ లేక పంటల రక్షణ కోసం అదనపు భారం అయినప్పటికిని దిక్కు తోచని స్థితిలో ట్రాన్స్ఫార్మర్ ఎగుమతి దిగుమతి పనులను చేసుకుంటున్నారు.

# దివంగత నేత ఎమ్మెస్సార్ సతీమణి మేనేని సుగుణ దేవి మృతి

**-పలువురు ప్రముఖుల సంతాపం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 16 :** మాజీ మంత్రి, మాజీ పీసీసీ అధ్యక్షులు ఎమ్ సత్యనారాయణ రావు (ఎమ్మెస్సార్) సతీమణి మేనేని సుగుణ 85 గత రెండు నెలలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం సాయంత్రం 5:00 గంటలకు హైదరాబాద్ బంజారా హిల్స్ రోడ్ నెంబర్ - 12 లోని ఎమ్మెస్సార్ నివాసంలో కుటుంబసభ్యుల మధ్య స్వర్గస్తులయ్యారు. అంతక్రియలు హైదరాబాద్ లోని మహా ప్రస్థానం లో మధ్యాహ్నం 12:00 గంటలకు జరుగతాయి.ఎమ్మెస్సార్ 50 యేళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆయన సతీమణి మేనేని సుగుణ పాత్ర ఎంతో ప్రాముఖ్యత కలిగినదని, ఆవిడ సహకారంతోనే ఎమ్మెస్సార్ రాజకీయ రంగంలో అగ్ర స్థాయి స్థాయి రాజకీయ సమీకరణాలు, పదవులు అధిరోహించారని ఎమ్మెస్సార్ పలు ఇంటర్వ్యూలో చెపుతుండేవారు. కాగా దివంగత మాజీ మంత్రి ఎమ్మెస్సార్ సతీమణి అకాల మరణం చెందడంతో టీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతరావు, కేంద్రమంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుదిల్ల శ్రీధర్ బాబు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సాజిద్ ఖాన్ తదితరులు సంతాపం తెలిపారు.

## తహసీల్దార్‌కు సన్మానం



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జులై 16 :** మెట్ పల్లి తహసీల్దార్ బాధ్యతలు స్వీకరించిన ఎన్.నీతాను బుధవారం టిజిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు గాలిపెల్లి ఆనందకుమార్, ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య ఆధ్వర్యంలో టిజిఆర్ఎస్ఏ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు కట్ట విష్ణు, ఉపాధ్యక్షులు సురేష్, రాజేందర్రావు, నరేందర్, రాజేశం, రాజేంద్రప్రసాద్, లక్ష్మీప్రసన్న, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ




**చురకలు విలేకరి, బీర్పూర్, జులై 16 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా బుధవారం బీర్పూర్ మండల కేంద్రంలో లబ్దిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక నాయకులు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు తమకు ఇండ్ల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నరేష్, మాజీ ఉప సర్పంచ్ హరీష్, నాయకులు కృష్ణమూర్తి, యశోద రమేష్, జలేందర్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు చెల్లించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 16 :** జాతీయ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడంతో వారి దుర్భర జీవితం అనుభవిస్తున్నమని వెంటనే ప్రభుత్వం జీతాలు చెల్లించాలని జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు గడ్డం రమేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇచ్చే జీతాలతోనే పిల్లల చదువులు, కుటుంబ అవసరాలు తదితర వాటికీ ఉపయోగించుకునే వారమని 3నెలలుగా జీతాలు రాకపోవడం మూలంగా చాలా ఇబ్బందులు ఎదురకొంటున్నామని బుధవారం ధర్మపురి మండల ఫీల్డ్ అసిస్టెంట్ ల సంఘం అధ్యక్షుడు సంపేట మల్లేశం జిల్లా ఉపాధ్యక్షులు గోనపెల్లి మహేష్ విలేకరులకు తెలిపారు. అదే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లతో మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి వారం ఉపాధి హామీ పథకంపై సమీక్షా సమావేశం నిర్వహిస్తుండగా బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్లు జీతాలు చెల్లించడం లేదని నిరసన వ్యక్తం చేస్తూ సమావేశాన్ని బహిష్కరించామని మల్లేష్ తెలిపారు. జీతాలు వెంటనే చెల్లించాలని ఎంపీడీఓ పత్తి రవీందర్ గారు కి ఫీల్డ్ అసిస్టెంట్లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు సంపేట మల్లేశం తో పాటు గోనపెల్లి మహేష్ , రాజేశం, తిరుపతి, శ్రీనివాస్, మహేష్, ప్రవీణ్ ,సంతోష్ పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళా



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 16 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక మార్పు అభివృద్ధికి మలుపు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా,కోరుట్ల మున్సిపాలిటీలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళాను బుధవారం నిర్వహించారు.మున్సిపల్ కమిషనర్ గుండ రవీందర్ గౌడ్ సూచనల మేరకు,స్వశక్తి మహిళా భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. మేళాలో మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు స్వయంగా తయారు చేసిన తినుబండారాలు, ఇతర హస్తకళా ఉత్పత్తులు స్టాల్స్ రూపంలో ప్రదర్శిం చడమే కాకుండా, విక్రయించారు. పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కొనుగోళ్లు చేయడం ఈ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా మార్చింది. వివిధ వార్డుల్లో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త,ప్లాస్టిక్ వినియోగ నిషేధం వంటి అంశాలపై మహిళా సంఘాల సభ్యుల చేతి అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక అభివృద్ధి, శుద్ధమైన జీవన పద్ధతుల ప్రోత్సాహానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతా యన్నారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అశోక్, మెప్మా టి.ఎం.సి. శ్రీరామ్ గౌడ్, సి.ఓ.లు సంధ్య, గంగరాణి, మెప్మా సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ను కలిసి సన్మానించిన, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏఎంసి చైర్మన్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జులై 16 :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఇటీవల ని యామకమైన ఎమ్మెల్సీ అద్దంకి దయాక ర్ ను మొట్ట మొదటి సారి కరీంనగర్ విచ్చేసిన సందర్భంగా ఇంద్ర భవనం లో బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే చక్రధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్ కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలి పారు. ఆమెతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్, ఏ ఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా సినీయర్ నాయకులు గోనే ఎల్లప్ప తదిత రులు అద్దంకి దయాకర్ కు అభినంద నలు తెలిపారు.

## విద్యుత్ సమస్యలు

# సమన్వయంతో పరిష్కరించుకోవాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి )జూలై 16** జిల్లాలోని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్న చిన్న చిన్న విద్యుత్ సమస్యలను స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యుత్ శాఖ తో స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలకు నిర్వహించిన కన్వర్జెన్స్ సమావేశంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నూతనంగా వేసే విద్యుత్ లైన్ల ట్రాన్స్ ఫార్మర్ రోడ్డు పై రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్థానిక సంస్థ అధికారులతో సమయం తీసుకుంటూ లూజ్ వైర్, రస్టెడ్ విద్యుత్ స్తంభాలను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డు విస్తరణ, డ్రైయిన్ నిర్మాణం వంటి వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన చోట విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్ పనులు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ ఈ గంగాధర్ విద్యుత్ శాఖ అధికారి, డిపిఓ వీర బుచ్చయ్య, మున్సిపల్ కమిషనర్ లు వెంకటేష్ ,రమేష్, వెంకన్న, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏగా జాయినింగ్ ఆర్డర్ ఇప్పిస్తానని 20 వేలు తీసుకొని పనిచేయలేని యూత్ కాంగ్రెస్ నేత



ఓ వ్యక్తి వీఆర్ఏగా విధులు నిర్వహించి అనంతరం హైదరాబాద్ వెళ్లి అక్కడే కొంతకాలం ఉండడంతో తన ఉద్యోగం అబ్బాండింగ్లో పెట్టారు. తిరిగి ఎల్లారెడ్డిపేటకు వచ్చాక తనకు రీ జాయినింగ్ ఆర్డర్ ఇప్పిస్తానని .యూత్ కాంగ్రెస్ నేత 20వేలు తీసుకొని పనిచేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ మీడియా ముందుకు వచ్చారు. ఎల్లారెడ్డి పేట మండల కేంద్రానికి చెందిన బుర్క శ్యామ్ రెవెన్యూ ఆఫీసులో వీఆర్ఏ గా 2014 నుండి 2021 వరకు విధుల్లో ఉన్నానని అనంతరం హైదరాబాద్ వెళ్లి అక్కడ రెండు సంవత్సరాల పాటు ఉండి తిరిగి ఎల్లారెడ్డిపేటకు వచ్చాడు. దీంతో తన ఉద్యోగం అబ్బాండింగ్లో ఉంచారు. ఇదే గ్రామానికి చెందిన ఓ యువ కాంగ్రె స్ లీడర్ జాయినింగ్ లెటర్ ఇప్పించి విధుల్లో చేరేటట్లు అన్ని తానే చూసుకుం టానని తన వద్ద మూడు నెలల క్రితం డబ్బులు తీసుకుని రెండుసార్లు ఓ మంత్రి వద్దకు తీసుకెళ్లి కేవలం ఓ లెటర్ ఇప్పించాడని ఆ లెటర్ ను ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు అందజేశాడు. అనంతరం మళ్లీ కలెక్టర్ ను శ్యామ్ కలిసి అడగడంతో హైదరాబాద్ టిసిఎల్ హెడ్ ఆఫీస్ నుంచి ఉత్తర్వులు జారీ అయితే మీరు తిరిగి విధులు నిర్వహించుకోవచ్చు ఈ లెటర్ పనిచేయదని తేల్చి చెప్పడంతో బాధితుడు అవాక్కయ్యాడు. లబోదిబో అంటున్నాడు.దీంతో సదరు వ్యక్తిని మళ్లీ అడగడంతో ఇంకా రూ. 30 వేలు ఇస్తే పనిచేస్తా.. అంటూ దాటవేస్తుండని ఫోన్ చేస్తే ఎత్తట్లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. అదేవిధంగా హైదరాబాద్ రెండుసార్లు వెళ్లినప్పుడు కార్ కిరాయిలు సుమారు పదివేలు తనే భరించానని వాపోయాడు. తాను ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని శ్యామ్ కోరుతుండు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 16.** ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలు బుధవారం రామగిరి మండలం సెంటినరికాలని లో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సెంట నరి కాలనీ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మండలం సెంటనరి కాలనీ ముదిరాజ్ సంఘం ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు నిర్వహించారు. సెంటినరీ కాలనీ నుండి పెద్దమ్మ తల్లి గుడి వరకు బోనాల తోటి మహిళలు డప్పుల చప్పుళ్లతో డీజే సౌండ్ తో పంబాల పూజారులు జమ్మిడిక చప్పుళ్ళతో ఊరేగించారు. ముదిరాజ్ కులస్తులు కుటుంబాలతో సహా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోనం ఎత్తుకున్న వెంటనే బిజెపి పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్ ముదిరాజ్ మరియు అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు యువకులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి బిజెపి ఎంపిటిసిల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే ముదిరాజ్ కులస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా వీరమ్మ బోనాలు



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 16 :** జగిత్యాల పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం వీరమ్మ బోనాల పండగ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని పలు వీధుల గుండా మడేళేశ్వర స్వామి విగ్రహంతో మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పులతో ఊరేగింపుగా శోభయాత్ర నిర్వహించారు.అనంతరం మహిళలు వీరమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## ఆలయానికి ఫ్యాన్లు బహుకరణ



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 16 :** లయన్స్ క్లబ్ జోనల్ చైర్పర్సన్ పిన్న శ్రీనివాస్ తన జన్మదినం సందర్భంగా బుధవారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి నాలుగు వాల్(గోడ)ఫాన్స్ బహుకరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పిన్న శ్రీనివాస్ చేస్తున్న సేవలను పలువురు లయన్స్ సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్త ఎదులాపురం మహేందర్, ఆలయ అర్చకులు మరియు సిబ్బంది ధర్మపురి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రవీందర్, కోశాధికారి పప్పుల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ రంగ హరినాథ్, ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ రాపర్తి నరసయ్య, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కొండ వినయ్ కుమార్, సలహాదారు గుని శెట్టి రవీందర్, డాక్టర్ విజయ్ కుమార్,అక్కనపెల్లి సతీష్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్ల పంపిణీ




**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 16 :** కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న నమస్తే ప్రోగ్రామ్ లో భాగంగా నమస్తే డే కార్యక్రమాన్ని బుధవారం కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లు, పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి నిస్వార్థ సేవ చేస్తున్న వారు వారి ప్రాణ భద్రతకు వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం అత్యంత అవసరమని తెలిపారు. కార్యక్రమంలో సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లు వేస్ట్ పికర్స్ కోసం ఆయుష్మాన్ భారత్ కార్డుల కోసం ఈ - కే వై సి ప్రక్రియ చేపట్టారు. వ్యక్తిగత రక్షణ పరికరాలపై అవగాహన, వాటి వినియోగానికి ప్రాధాన్యం వివరించారు. వ్యక్తిగత రక్షణ కిట్లు మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా కార్మికులకు అందజేశారు. ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా ఆరోగ్య బీమా, లైఫ్ ఇన్సూరెన్స్ లాంటి లాభాలను పొందవచ్చని కమిషనర్ తెలిపారు. కార్మికులు విధుల్లో పాల్గొనేటప్పుడు తప్పనిసరిగా రక్షణ పరికరాలు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, సానిటరీ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లు పాల్గొన్నారు.

# ఇంటికొకరు సీపీఆర్ శిక్షణ తీసుకోండి

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 16** అకస్మాతుగా గుండె ఆగి పడిపోయిన వ్యక్తిని చేతులతో చాతీ మర్ధన చేసి తిరిగి బతికించే %జూ=% (కార్డియో పల్మొనరీ రీససిటేషన్) ప్రక్రియపై గత మూడు దశాబ్దాలుగా అవిశ్రాంతంగా శిక్షణ ఇస్తూ, ఎన్నో అవార్డులు అందుకున్న డాక్టర్ రామక శ్రీనివాస్ సేవలు అద్భుతమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. సీపీఆర్ ద్వారా ఎంతోమంది ప్రాణాలను నిలిపిన డాక్టర్ శ్రీనివాస్ ధన్యజీవి అని పేర్కొన్నారు. ప్రస్తుతం గుండె పోటు మరణాల సంఖ్య ఎక్కువైన నేపథ్యంలో ప్రతి ఇంటికి కనీసం ఒక్కరైనా సీపీఆర్ ప్రక్రియపై శిక్షణ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈరోజు సాయంత్రం కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి వచ్చిన డాక్టర్ శ్రీనివాస్ కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిశారు. సీపీఆర్ పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా రూపొందించిన స్టాంప్ ని కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరింప జేశారు. ప్రజలలో అవగాహన కల్పించేందుకు సీపీఆర్ పై పోస్టల్ స్టాంప్ ని ముద్రించడం నిజంగా అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ అకస్మాతుగా గుండె ఆగి పడిపోయిన వ్యక్తిని సాధారణంగా ఎవరైనా ఆసుపత్రికి తీసుకెళ్లడంలో ఏమాత్రం ఆలస్యమైనా చనిపోయే ప్రమాదముందన్నారు. కానీ గుండె ఆగిపోయి పడిపోయిన వెంటనే సీపీఆర్ చేస్తే రోగి లేచే అవకాశముందని, తర్వాత తీసుకుపోతే సకాలంలో వైద్యం అంది బతికుతారని చెప్పారు. ఈమధ్య కాలంలో గుండెపోటు మరణాలు చాలా ఎక్కువ అయ్యాయని, ఆహారపు అలవాట్లు, సమస్యలు, మానసిక ఒత్తిడి వంటి కారణాలే ప్రధాన కారణమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇంటికి ఒకరు సీపీఆర్ లో శిక్షణ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కపిలవాయి రవీందర్ తోపాటు పలువురు పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను ఇంట్లోంచి గెంటేసిన కొడుకు



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 16 :** కొడుకు, కోడలు తనను పోషించక పోగా ఇంట్లోంచి కొట్టి గెంటి వేశారని మల్యాల మండల కేంద్రానికి చెందిన వృద్ధ తల్లిదండ్రులు కాలికంటి పెద్ద సాయిలు ,బుచ్చమ్మలు సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. ఆయన సాయంతో ఆర్డీవో మధుసూదన్ కు బుధవారం ఫిర్యాదు చేశారు. కొడుకు శ్రీనివాస్ తనకు తిండి పెట్టక కొట్టి ఇంట్లోంచి వెళ్ల గొట్టాడని, పోషణ, వైద్యఖర్చులు ఇవ్వడం లేదని కొడుకు శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ వయో వృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి పిల్లలదేనని,లేని తీరుకు జైలుశిక్ష,జరిమానాలు తప్పవని హెచ్చరించారు.ఫిర్యాదు మేరకు ఆ కొడుకుపై వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి),సెక్షన్ 4(1),సెక్షన్24 ప్రకారంకేసు నమోదుకు ఆదేశించారు.ఆ వృద్ధ తల్లిదండ్రుల వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి ,ప్రతినిధులు వెల్మల ప్రకాష్ రావు,దిండిగాల విఠల్, దేవేందర్ రావు, తదితరులున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ సత్తా చాటాలి



**చురకలు విలేఖరి చిగురుమామిడి జూలై 16** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థులు అత్యధిక స్థానాలు గెలిచి తమ సత్తా చాటాలని, చిగురుమామిడి మండలంలో సీపీఐ పూర్వవైభవం కోసం మండలంలో ఎర్ర జెండా ఎగురవేయడానికి సీపీఐ నాయకులు,కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపుని చ్చారు. బుధవారం రోజున మండలం లోని ఇందుర్తి గ్రామంలో గల అమరజీవి కూన ముత్తయ్య స్మారక భవన్ సీపీఐ కార్యాలయంలో ఇందుర్తి రెవిన్యూ పరిధిలోని రెండు ఎంపీటీసీ స్థానాల గ్రామాలైన ఇందుర్తి,ఓగులాపూర్, గాగిరెడ్డి పల్లె,గునుకుల పల్లె గ్రామాల సీపీఐ ముఖ్య నాయకుల సమావేశం సీపీఐ ఇందుర్తి గ్రామ శాఖ కార్యదర్శి ఎం డి ఉస్మాన్ పాషా అధ్యక్షతన జరి గింది. చిగురుమామిడి మండల కేంద్రం లోని అమరజీవి ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ లో చిగురుమామిడి ఎంపీటీసీ స్థానం సమావేశం అల్లేపు జంపయ్య అధ్యక్షతన జరిగింది.సుందరగిరి ఎంపీటీసీ స్థానం సమావేశం మావురపు రాజు అధ్యక్షతన జరిగింది. లంబాడిపల్లి, సీతారాంపూర్ గ్రామాల ఎంపీటీసీ స్థానం సమావేశం కయ్యం తిరుపతి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడు తూ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీకి పెట్టింది పేరుగా ఉన్న చిగురుమామిడి మండలం లో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, ఎంతోమంది త్యాగధనులు ప్రాణాలు సైతం కోల్పోయారని, ఈ ప్రాంతంలో పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని వారంతా పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం వారి,గ్రామాల అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డారని వారి ఆశయాలను లక్షయాలను ముందుకు తీసుకు పోవడం కోసం మండలంలో ఎర్రజెండాను ఎగురవేసి తిరిగి గత వైభవం తీసుకురావాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై నాయకులపై ఉందని, నిరంతరం ప్రజల మధ్య ఉండి సమస్యలు పరిష్కరించడం కోసం పార్టీ నాయకత్వం ముందుండాలని,పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే పార్టీ ప్రజాపతినిధులు గ్రామ,మండల స్థాయిలో గెలవాల్సిన అవసరం ఉందని అన్నారు.గత ప్రభుత్వం,ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పని చేసినట్లుగా లేవని,ఆయా పార్టీ నాయకులకే, కార్యకర్తలకే పథకాలు అందాయని, అర్హులైన వారికి అందలేదని,కమ్యూనిస్టు పార్టీ ప్రజాప్రతినిధులు ఉంటేనే పేదలకు, అర్హులకు సంక్షేమ పథకాలు అందుతాయని,న్యాయం జరుగుతుందని శ్రీనివాస్ అన్నారు.సమావేశాల్లో జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మి జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి,అందె చిన్న స్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి బూడిద సదాశివ,రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శి కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి,గోలి బాపు రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య,గ్రామ శాఖ కార్యదర్శులు ఎం .డి.ఉస్మాన్ పాషా,ఇల్లందుల రాజయ్య అల్లేపు జంపయ్య,ఎలగందుల రాజు,కయ్యం తిరుపతి,బోట్ల పోచయ్య,నాయకులు కూన లెనిన్,రాకం అంజవ్వ,గంధె కొమురయ్య, తాల్లపెల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మొక్కను రక్షించాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 16.** ఉపాధిహామీలో నాటిన ప్రతి మొక్కను రక్షించే బాధ్యత మన అందరిపై ఉందని కమాన్ పూర్ ఎంపీడీవో గంగాల లలిత అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలంలోని పెంచికల్పేట గ్రామంలో క్రెడిట్ కార్బన్ కార్యక్రమం కొరకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రెడిట్ కార్బన్ అంటే 2022 సంవత్సరం నుండి ఉపాధి హామీ పథకంలో నాటిన చెట్లను గ్రామపంచాయతీ ద్వారా ఐరన్ స్వచ్ఛంద సంస్థ 30 సంవత్సరాల పాటు లీజులు తీసుకుంటుందని దీంతో గ్రామ పంచాయతీలకు ఆదాయం పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ మొక్కలు వృక్షాలుగా మారి ఆక్సిజన్ ఎంత శాతం ఇస్తున్నాయి అనే వాటిపై పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఇకపై ఉపాధి హామీలు నాటిన ఏ మొక్కనైనా తొలగిస్తే వారిపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపిఓ మారుతి ఏపీఓ లావణ్య ,గ్రామ కార్యదర్శి ప్రవళిక, టెక్నికల్ అసిస్టెంట్ సుమలత ఫీల్డ్ అసిస్టెంట్ రాజయ్య పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కు పితృవియోగం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 15** కమాన్ పూర్ మండలం జూలపల్లి మాజీ సర్పంచ్ వైనాల అనిత కు పితృవియోగం కలిగింది. హన్మకొండ జిల్లా శాయంపేట మండలం పెద్ద కొండపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అనిత తండ్రి , కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు యొక్క మామ యగు పైండ్ల రాజయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను రెండు రోజుల క్రితం హన్మకొండ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. రాజయ్యను పెద్ద కొండపాకలో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలో కాంగ్రెస్ నాయకులు చొప్పరి శేఖర్, బాద్రపు శంకర్, శ్రీనివాస్ తో పాటు ప్రముఖ లాయర్ వైనాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## దిక్కు లేక ఏడుస్తున్న కొంగలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 16.** లిదశాబ్దాల కాలంగా అడ్డగుంటపల్లి (గోదావరిఖని)త్రివేణి కాంప్లెక్స్ ముందు గల చింత చెట్టుపై స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న కొంగలుచింత చెట్టు కూల్చివేయగా, కింద పడి చనిపోయిన దాదాపు,30 కొంగులను రెండు సంచుల్లో కొంగ మాంసం ప్రియులు పట్టుకెళ్ళారు,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల ఆధ్వర్యంలో,రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా బుధవారం, గోదావరిఖని పట్టణంలోని అడ్డగుంటపల్లి త్రివేణి కాంప్లెక్స్,, ముందు గల 75 సంవత్సరాల నాటి చింతచెట్టు కూల్చివేత, జరిగింది.75 సంవత్సరాల నాటి చింతచెట్టు కూల్చివేయడంతో దిక్కులేని పరిస్థితిలో,, విరిగిపోయి కింద పడ్డ చెట్టుపై బిక్కుబిక్కుమంటు కొంగలు సేద తీరాయి. బుధవారం రాత్రి సమయంలో ఒకే చోట కింద పడిపోయిన కొమ్మలపై కొంగలు వాలి దిక్కులు చూస్తున్నాయి. కానీ ఎవరిదైనా ప్రాణమే పక్షిదైనా జంతువుదైన ప్రాణమే...